యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 23
ఎడిటర్ : వై.కనకరాజు
2016 జులై 16-31
పేజీలు : 8

PUBLISHED FROM VISAKHAPATNAM
CHRISTAVANAADU WhatsApp : 8333012184

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!



యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.

బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.



## వరపుత్రుడు

**ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు ★**

లోకంలో శరీరానుసారంగా జీవించేవారిని వరపుత్రుడనదగునా?! అలా అన్నవారు అన్పించుకున్న వారు శాపా లను కొని తెచ్చుకున్నవారే. జాగ్రత్తసుమా!

'పరలోకానికి' సంబంధించిన సంగతులను గూర్చి 'నరలోకంలో' అనేక వివాదాలు పుడుతున్నాయి. పుడుతూనే ఉంటాయి. ఇది చరిత్ర చెప్పిన నిజం. అందుకు బైబిలే ఓ సాక్ష్యం.

వివాదాలను రూపుమాపాలంటే అందుక్కారణం కూలం కషంగా ఎరగాలి. సమస్యను సామరస్యంగా పరిష్కరించాలి. అదే దైవిక సంబంధమైనదైతే?! పరిష్కరించేందుకు

దైవగ్రంథాన్ని దైవచిత్తానుసారంగా ఎరగాలి. అందులో దేవుని మనసుంది. ఆ మనసేంటో ఎరిగిన వారు మాత్రమే ఆయన్ను గూర్చి మిగతా వారికి తెలుపగలరు. దైవ గ్రంథ మైన బైబిలు ఎరగాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. ఇందుకు బైబిలే స్వసాక్ష్యమిచ్చుకుంది. అదేదనగా....

**ఆత్మానుసారులు ఆత్మ విషయములను 'మనస్క రింతురు'.★**

దేవుడు ఆత్మని బైబిలు చెబుతుంది. ఆయాత్మను గూర్చి ఎరగాలంటే శరీరానుసారమైన మనస్సుతో జీవిస్తూ ప్రయాసపడేవారికి సాధ్యం కానిదని చెప్పగలం. ప్రతివారిలోను ఆత్మ ఉందని, అది దేవుడు పెట్టిన దీపమని బైబిలు చదువుతున్నవారికి తెలుసు.


2



వినోదం: అంటే ఇతరులకు సేవ చేయడంలోనే ఉంటుంది. దాని ద్వారానే వినోదము అంటే సంతోషము అనుభవించండి.
- చాగంటి కోటేశ్వరరావు



'వేషధారణ' అంటే లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు చూపించడం.
- రెవ.డా.జోసఫ్ కిషోర్
హైద్రాబాద్



మనుషులు కలిసి బతకాలి కంచెలు వేసుకొని కాదు
-వరున్ తేజ్
'కంచె' చిత్రంలో

Living Word Theological College

College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.
Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.

Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
Join now
Hurry Up...!! Limited Seats Available..!!
Register before its too late..!!

Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)
Course Duration :
2 Years (Residential)
Eligibility :
S. S. C Pass, Intermediate and Above.

For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433

Our specialities :
Highly qualified & experienced professors
Homely Atmosphere,
On field training, fully equipped Library

For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

ఆకాశ ధాన్యం

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)

వివరాలకు : 09502828025

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

### పి.డి.సుందర్రావు రెసిడెన్సియల్ బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ (RBOUI) లో

## గందరగోళం



◆ పిడి సుందర్రావు, ఆయన కుమారుడు ప్రసన్నబాబులపై అభియోగాల్లో నిజా నిజాలేంటి? అసలక్కడ ఏం జరిగింది? ఏం జరుగుతోంది? **(రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)**



జయశాలి పి.డి.సుందర్రావు

డా.లాజరస్ ప్రసన్నబాబు



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటీ,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

### తూ.గో.జిల్లా మరియు విశాఖలోనూ ఆస్తులున్న

## రెండిళ్ల పూజారి.. ఈ కాపరి?!

- ◆ కాపరికి వంత పాడుతున్న స్థానిక నాయకులు.. పాస్టర్లు
- ◆ లోతుల్లోకి వెళ్తే ప్రముఖులూ ఉన్నట్లు తెలుస్తోంది.
- ◆ పూర్తి వివరాలు సెప్టెంబర్లో! ఏదెంత వరకు న్యాయం అన్నది వివేచించండి.. మీ స్పందనను తెలపండి.

**దీంతోబాటే వరుసగా 'రెండిళ్ల పూజారులు'గా వినబడుతోన్న మరికొందరి చిట్టాలను బైబిల్లోగల లేఖనాలను ఉటంకిస్తూ 'క్రైస్తవనాడు' విప్పబోతోంది - ఎడిటర్.**

## టి వి బోధకుల్లారా..!

విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్థన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్థన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా? (మరింత రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)

– బ్రదర్ వైకెయార్

**లోకోక్తులు**

- ➤ స్వేచ్ఛను, సమానత్వాన్ని, సహోదరత్వాన్ని ప్రభోదించే మతాన్ని నేను ఇష్టపడతాను. - డా.బి.ఆర్.అంబేత్కర్.
- ➤ మనస్ఫూర్తిగా పని చేయని వారు జీవితంలో విజయాన్ని సాధించలేరు. - అబ్దుల్ కలాం.
- ➤ బహిరంగంగా కనబడే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంకల వ్యక్తులే జాతికి ఎక్కువ ప్రమాదం. - సర్వేపల్లి రాధాకృష్ణ.
- ➤ పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది. - బెంజమిన్ డిజ్రాయలి.
- ➤ నువ్వు ధైర్యంగా ఒక్క అడుగు ముందుకువేస్తే విజయం పది అడుగులు ముందుకు వస్తుంది. - రవీంధ్రనాథ్ ఠాగూర్.
- ➤ తాను పుట్టిన నేలని, దేశాన్ని ప్రేమించలేని వాడు దేన్నీ ప్రేమించలేడు అదే మాతృభూమి గొప్పతనం. -సుభాష్ చంద్రబోష్

# వరపుత్రుడు



(మొదటి పేజీ తరువాయి)

ఆయాత్మనే 'ఆర్పకుడి' అని దేవుడు మనల్ని హెచ్చరించిన సంగతీ క్రైస్తవులు బైబిల్లో చదవక మానరు. అందువల్ల దేవుడు మనందరిలో ఉంచిన తన ఆత్మను ఆర్పుకోకుండా ప్రతిదినం వెలిగించుకుంటూ మన వెలుగు లోకాన ప్రకాశింపజేయాలి. ఇందుకు విరుద్ధంగా మీ జీవితాలున్నట్లైతే మీరు క్రైస్తవులు కారు. అట్టివారు కేవలం క్రైస్తవులన్పించుకుంటున్నవారు.

దైవాత్మ చెప్పు సంగతులను ఎరగాలంటే ఆయన మనలో దీపంగా పెట్టిన ఆయన ఆత్మను ఆరిపోకుండా వెలిగించుకోవాలి. ఆ బాధ్యత మనపైనే ఉందన్నది గమనార్హం. ఇలా బ్రతికేవారికే బైబిల్లోగల దేవుని మనస్సు అవగతమౌతుంది. వారే దేవుని ఉద్దేశ్యాలను లోకంలో అందరికీ వినిపిస్తూ కన్పడేట్లు ఆవిష్కరించగలరు. ఇందుకూ బైబిలే సాక్ష్యం.

**దేవుని ఆత్మ 'అన్నిటిని' దేవుని 'మర్మములను కూడ' పరిశోధించు చున్నాడు. ★**

చదివారుగా! దేవుని ఆత్మను ఆర్పుకోక వెలిగించుకుంటూ దినదినానికి తమ ప్రకాశాన్ని లోకాన ప్రసరింపజేసుకున్న వారికి బైబిల్లోగల దేవుని మనస్సు సుళువుగానే అర్ధమౌతుంది. అట్టివారు దేవుని దేవునిగానే లోకానికి ప్రకటిస్తారు. దేవునితో ఎవర్నీ సమం చేసేందుకిష్టపడరు. చేయరు కూడా.

లోకంలో జీవించే కొద్దిపాటి జీవితానికే సుఖ భోగాలందించేందుకు ప్రయాసపడువారే ఇష్టారాజ్యంగా వ్రాస్తారు.. చెబుతారు. దేవుని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని లోకంలో శరీరానుసారంగా జీవించేవారితో సమానునిగా చేస్తారు. తద్వారా పొగిడించుకున్నవారూ, పొగడినవారూ శాపగ్రస్తులవుతున్నారు.ఎందుకంటే నా మహిమను మరి ఎవనికి ఇచ్చువాడనుకానని దేవుడే బైబిల్లో వ్రాయించారు. అలాగే 'ఇతను సమానుడని ఎవని నాతో సమానునిగా చేయుదరనీ' దేవుడు మనల్ని ప్రశ్నించిందీ చదువగలం. కాబట్టి జాగ్రత్త!

ఈ లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తే ఓ వరం. ఇది బైబిలు సంపూర్ణంగా ప్రకటించింది. అందుకెన్నో రుజువులున్నాయి.. ఆధ్యాత్మికంగా భౌతికం గానూ. అందువల్ల డబ్బుకోసమో, మరింకదేనికోసమో ఎట్టి ప్రలోభాలకు క్రైస్తవులు గురియై ఎవరిని గూర్చి దేవునికి సాటియైనవానిగా, వరపుత్రునిగా చెప్పరు.. వ్రాయరు.

'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతున్నదదే. 'మనకు కుమారుడను గ్రహించబడెనని' యెషయా గ్రంథంలో వ్రాసింది చదువుతున్నాం. ఆ కుమారుడే యేసుక్రీస్తని క్రొత్త నిబంధన గ్రంథము 'సంపూర్ణంగా' బయల్పరచింది. సర్వలోకులకు తండ్రియైన దేవుడు ఆ కుమారున్నే ఏర్పరచుకొన్నానని చెప్పిన దేవుని మాటను మొదటే ఈ ఆర్టికల్లో మీరు చదివారు. ఇంతగా బైబిల్లో దేవుని మనసు ఆవిష్కారమౌతున్నా అనేకులు గ్రహింపకున్నారెందుకో ఆలోచించాలి. ఒకడు అదిగో యేసుహస్తం దిగొచ్చుట చూస్తున్నానంటాడు. మరొకామె పిచ్చిపిచ్చి పదాలు వల్లెవేస్తూంటుంది. మరొకడు రాత్రే హస్తం ముట్టిందంటాడు. మరో పిచ్చోడు ఇంకాస్త ముందుకెళ్లి పరలోకానికి ప్రభువే తీసుకెళ్లాడంటాడు. నరకాన్నీ చూసానంటాడు. ప్రభువూ నేనూ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడే మాట్లాడుకొంటామన్నవారూ ఎక్కువే. ప్రభువు చెబితేనే ఇవన్నీ చేస్తున్నానంటాడు ఒకడు. ఈ రాత్రే మరో మార్మాన్ని ప్రభువు వచ్చి చెప్పాడంటాడొక మూర్ఖుడు. క్రొత్త క్రొత్త విషయాలు, ఈ లోకసంబంధ స్థిరచరాస్తుల విషయాలు, కాలేజీల విషయాలు ప్రభువే మాతో చెప్పాడంటూ వాటిని కూర్చుకొంటూ, పోగేసుకుంటూ 'పోతున్నా' రెందరో! ఇవన్నీ దైవసంబంధాలు కావని అందరూ ఎంత వేగంగా ఎరిగితే అంత మంచిది. దేవుని ఆత్మ దేవుని సంగతులే చెబుతుంది. దేవుని కార్యాలను బయల్పరస్తుంది. అవి మానవులకందనివి. బైబిలు అట్టి సాక్ష్యాన్నే ఇచ్చింది. పైన చెప్పుకున్నట్లు లోకసంబంధమైన వాటిని గూర్చి దైవాత్మ చెప్పదు, బయల్పరచదు. లోకసంబంధ చరస్థిరాస్థులు మనకంటే ఇతరులకెన్నో ఉన్నాయి. వాటిని వారు మనకంటే ఎక్కువే పొందారు. కాలేజీలున్నాయి. వాటిని నిర్విఘ్నంగా నడుపుతూనే ఉన్నారు.

మనుషులు సుళువుగా చేస్తున్న వాటినే దేవుని ఆత్మ బయల్పరుస్తూ చేయుటకు సహకరింస్తుందా? ఆలోచించాలి. అవి నడుపుటకు, పొందుటకేనా దేవుని ఆత్మ! ఇది చాలా విడ్డూరం.. కాదు కాదు ఘోరం. భౌతికావసరాలకు దైవాత్మ సహాయం కోరేవారు దేవుని మనసెరుగనివారే. ఇతరులకు వారికి తేడాయేలేదు. దేవుని కార్యాలు బలమైనవి.. ఘనమైనవి. అవి మనలో చేసి లోకానికి చూపుతారు దేవుడు. తద్వారా తన్ను తాను మహిమ పరచుకోవాలనుకుంటారు. అందుకే యేసు పలికిన మాట మీకోసారి గుర్తుచేస్తున్నా... మనుష్యులకు 'అసాధ్యమైనది' 'దేవునికి సాధ్యం'. దేవుడు మనయెడల కలిగున్నదాన్ని మాత్రమే మనజీవితాల్లో నెరవేరేట్లు కోరాలి. అవి అనూహ్యామైనవి అజరామరమైనవని గుర్తించండి. సామాన్యంగా అన్పించేవి, ఇతరులిప్పటికే చేస్తున్నవి, చేయ సంకల్పించినవే మీరూ చేయాలన్న ఉత్సుకత చూపకండి. చూపితే దేవుని కార్యాలు మీ జీవితాల్లో చూడలేరు. దేవుడు ఎవరికీ కన్పడరంటే మనలో చాలా మందికి పట్టరాని కోపమొస్తుంది. ఎందుకంటే అట్టి బోధల్తో కాలం వెల్లబుచ్చేసారిప్పటికే. ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు' అని మొదట్లోనే యేసుక్రీస్తుని గూర్చి చదివారుగా..! అప్పుడే దేవుడు మరోమాట కూడా అన్నారు. అదీ చదవండి. వఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి వచ్చెను.

ఇప్పుడాలోచించి చెప్పండి. తండ్రియైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసు మాటను వినమంటున్నారా?' లేక కనబడుతూ చెబుతాడంటున్నారా? దేవుడు వ్రాయించిన మాటలే మనం చదవాలి. వాటిద్వారా దైవచిత్తాన్ని ఎరగాలి. లోకానికి ప్రకటించాలి. బైబిల్లో అనేక చోట్ల వినమనే ఉంది. యేసుకూడా చదవలేదా అనే ప్రశ్నించారు. ఆయనే ఇప్పటివరకు కనబడి అందరికీ చెప్పేదుంటే ఇక బైబిలెందుకు? వృథాయేగా? కొన్నివందల సంవత్సరాలు దేవుడు 'దీర్ఘశాంతముతో' వేచియుండి లేఖనాలను వ్రాయించి భద్రపరచి ఉంచుట వెర్రితనమేగా? దేవుడు ప్రతిరోజూ ప్రతివానికి కన్పడి చెప్పగల సమర్ధుడేగా! అలా కన్పడి చెప్పేబదులు బైబిలెందుకు వ్రాయించారు? ఆలోచించాలి. ఈ రోజు ఎవరికైనా ఎదైనా క్రొత్త విషయం చెప్పారంటే బైబిల్లో దాన్ని వ్రాయించుట దేవుడు మరచారనేగా అర్ధం. మతిమరపువాడు దేవుడెట్లవగలడు? ఆలోచించాలి. కాబట్టి తప్పుడు రాతల్తో, బోధల్తో దేవుని మనతో సమానునిగా చేయకండి. **అందుకు యేసు నీవు దేవుని వరమును - నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు. ★**

పై వాక్యంద్వారా స్వసాక్ష్యమిచ్చుకున్న మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వరము. ఆ వరమే మన పాలిట రక్షణకు కారణమైంది. ఇది దేవుని వలన మనకు దయచేయబడిన 'ఉచిత కృప'. ఇది బైబిలు లోకానికి వెల్లడిచేసిన 'సత్యము'. దాన్నెరుగుట మనందరికీ అవశ్యం. ఎరిగినదాన్ని ఇతరులకు తెల్పుటే దేవుని పనిచేయుట. ఆ పని మన బ్రతుకుల్లో శక్తిలోపం లేకుండా చేయాలి. మన నుంచి దేవుడు కోరేదదే. మనం దేవుని చిత్తానుసారం ఈ లోకాన జీవించేందుకే ప్రయత్నించాలి. దేవుడే సహాయకులై నడుపుతారు. అప్పుడు పౌలువలే మనం ఇలా అనగలం..

**చెప్పశక్యము కాని 'ఆయనవరమును' గూర్చి 'దేవునికిసోత్రము!' ★**

దేవుని వరమైన యేసుక్రీస్తే దైవ పుత్రునిగా లోకానికి వచ్చి 'శకపురుషుడై' తనయందు అనగా క్రీస్తుశకంలో లోకాన్ని పాలిస్తున్న 'దేవుని వరపుత్రుడే' మన ప్రభువైన యేసుక్రీస్తు.

'వరము' అంటే రక్షించుటకు లేక మేలులు పొందేందుకు ఉపయోగకరమైనదని సామాన్యంగా చెబుతుంటారు. దీన్ని మన తెలుగు సాహిత్యంలోగాని, పూర్వపుగాథల్లో గాని వింతగా వర్ణించేవారు. 'వరము' పొందినవారు చేసే అద్భుతాలను గురించి లెక్కకు మించి చెబుతూ ప్రాచుర్యం జేసేవారు. కొందరైతే తమ ఊహకొచ్చేదంతా నిజమైనట్లు చదువరులను భ్రమింపజేసేవారు. ఏదేమైనా వాటిని నమ్మేవారు, నమ్మనివారూ ఉన్నారు.

**మనకు 'కుమారుడు' అనుగ్రహించబడెను ★**

ఇది మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి దేవుని మాటగా ప్రవక్తద్వారా బైబిల్ చెప్పింది. ఆయన తాను జీవించిన కాలంలో ఏం చెప్పారు? వాటిని బైబిల్లో గ్రంథస్తం చేసినవారు వాటిని గురించేమన్నారు? అవి ఎంతవరకు నమ్మొచ్చు? పరిశోధనలో అవి నిలబడి సత్యమని నిరూపించుకోగలవా? ఇత్యాది ప్రశ్నలెన్నో వేసుకుంటూ వాటిని పరిశోధిస్తుంటే... 'యేసుక్రీస్తు' ఈ లోకానికి 'వరముగా' దేవునిచే పంపబడినవారని సులువుగానే తెలుస్తుంది. తద్వారా దేవునిచే వరముగా మనకు అనుగ్రహించబడిన దైవకుమారుడనీ గ్రహించగలం. ఆ విధాన ఈ లోకానికి పరలోకంనుంచి ఏతెంచిన 'వర పుత్రుడనీ' సుళువుగానే గ్రహించగలం.

యేసైనా, ఆయన శిష్యులైనా లేక బైబిల్లో ఆయన్ను గురించి సాక్ష్య మిస్తూ వ్రాసిన వారైనా లోకానికి చెప్పిందొకటే...

యేసుక్రీస్తు మనకు దేవునిచే అనుగ్రమించబడిన 'వరపుత్రుడు' అని. వాటినే ఎందుకు నమ్మాలి? అన్న మరోప్రశ్న ఎవరిలోలైనా ఉదయిస్తే... యేసు చెప్పిన ఈ మాటలు అసత్యాలని నిరూపించాలి. ఆ మాటలు యేసుకు ముందు ఏ ఆధ్యాత్మిక నాయకులు చెప్పినవి కావు. ఆ మాటలు ఆయనకు ముందుగాని, వెనుకగాని ఎవ్వరూ చెప్పినట్లు చరిత్రలో దాఖలాలు లేవన్నది ఎందరో క్రైస్తవపండితుల, పరిశోధకుల మాట.

దేవుని గురించి అందరి ఆధ్యాత్మిక నాయకుల్లా యేసు చెప్పలేదు. దేవుని గురించి చెబుతూ... దేవుడు మనకు 'తండ్రి' అన్నారు. ఇలా ఎవరూ చెప్పలేదు. దేవుడు మనకు తండ్రని మనమెరుగుట, నమ్ముట ఎంత సంతోషంగా ఉంటుందో మీకు నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. దేవుని గురించి, దైవమానవ సంబంధాలను గురించి, అనుబంధాలను గురించి యేసు లోకానికి తెలిపినవి అసామాన్య సంగతులు. అలాగే 'మన శరీరాన్ని' గురించి చెప్పిన మాటలు మేథావులను సహితం ఆశ్చర్యంలోపడేస్తాయి. శాస్త్రవేత్తలను సహితం సంభ్రమాశ్చర్యాలకు లోనుగావించ కమానవు. వాటిలో కొన్ని ఓసారి చదివి పరీక్షించాలని నా మనవి!

**నీ తలవెంట్రుకను నలుపుగా గాని తెలుపుగా గాని చేయలేవు. వ**

**మీలో నెవడు చింతించుటవలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు? ★**

పై రెండుమాటలు యేసుక్రీస్తు పలికి దగ్గరదగ్గర రెండువేల సంవత్సరాలు గతించాయి. ప్రస్తుత మానవ విజ్ఞానం ఎన్నో నూతన ఆవిష్కరణలు చేస్తున్నా ప్రభువు పలికిన పై రెండుమాటలు అలా నిలిచే ఉన్నాయి. తలవెంట్రుకలను శాశ్వతంగా నలుపుచేసేవి, మన ఎత్తును పెంచే మందులు కనిపెట్టలేకపోయారు. 'ఆకాశము భూమి గతించును గాని నా మాటలెంతమాత్రమూ గతించవని' ఆనాడే ప్రభువు పలికారు. కాబట్టే మనుష్యులు ఆయా ఔషధాలు కనిపెట్టలేకున్నారన్నది, కనిపెట్టలేరన్నదీ మా నమ్మకం. దేవుని వలన లోకానికి వరముగా దయచేయబడిన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటలు నాటి నుంచి ఏనాటి వరకైనా మనుష్యులపై తమ ప్రభావాన్ని చూపుతూనే ఉంటాయి. వాటిని విశ్వసించిన ఎందరో బ్రతుకులను అవి మార్చాయి. అట్టి శక్తి ఆయన మాటల్లో ఉంది. మనసులను మార్చే శక్తి, తద్వారా దైవచిత్తానుసారంగా జీవించేభక్తి కలిగున్నారన్నది అట్టివారిని పరీక్షిస్తే తెలుస్తుంది.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

# సాక్షి

**బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల, చీపురుపల్లి**



నూతన నిబంధనలోని యిరువది యేడు గ్రంథాలలో పలు విధముల వర్ణింపబడినవాడు ప్రభువయిన యేసు. ఆయనే క్రీస్తు. ఇసాయిగా పిలువబడినా ఇమ్మానుయేలనబడినా భాషా పరంగా మరే రీతిగా పేర్కొనబడినా ఆయన యీలోకానికి పంపబడిన దైవ వాగ్దాన పుత్రు డయిన మెస్సీయ.

మత్తయి సువార్తలో ఆయన యూదుల రాజుగా అభివర్ణించబడి మార్కు సువార్తలో దేవుని సేవ కునిగా ప్రేమించబడుచు లూకా సువార్తలో పరిపూర్ణ మనుష్య కుమారునిగా లెక్కించబడి యోహాను సువార్తలో దేవుని కుమా రునిగా గుర్తించబడినాడు. అట్లే అపొస్తలుల కార్య ములలో ఆరోహణుడ యిన ప్రభువుగా గమనించబడి రోమీయు లకు వ్రాసిన పత్రికలో మన నీతిగా గణించబడి కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో మనకోసం చేయబడిన పాపముగాను ఒప్పించి గలతీయులకు వ్రాసిన పత్రికలో ధర్మశాస్త్రమునకు సమాప్తిగా అంగీకరిం చబడినాడు.

అదే విధముగ ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో మన యుద్ధ కవచముగా పరిగణించబడి ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక ద్వారా మన ప్రతి అవసరమును తీర్చు దేవునిగ గుర్తించబడి కొలస్సీయులకు వ్రాసిన పత్రిక నుండి అన్నింటికంటే పైగా నున్న వానిగా తెలుపబడి థెస్సలోనీయులకు వ్రాసిన ఒక పత్రికలో తిరిగి వచ్చుచున్న ప్రభువుగాను రెండవ దానిలో కరుణా చిత్తుడయిన న్యాయాధిపతిగా లిఖించబడినాడు. మరియు తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో మన మధ్యవర్తియని రెండవ పత్రికలో కిరీటముల ప్రధానకర్తయని విశదీకరించబడి తీతుకు వ్రాసిన పత్రికలో మన దేవుడు రక్షణకర్తగా వ్రాయబడి ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక నుద్దేశించి తండ్రితో పాలివానిగా రూపించబడినట్లు చెప్పవచ్చును. హెబ్రీయులకు వ్రాసిన పత్రికలోనయితే విశ్వా సులకు విశ్రాంతిగా, ధర్మ శాస్త్ర ఛాయల నిజ స్వరూపముగా చాటించబడి యాకోబు వ్రాసిన పత్రికలో జ్ఞాన ప్రదాతగా చూపబడి పేతురు వ్రాసిన మొదటి పత్రికలో పాతనిబంధన ప్రవచ ˘నముల సారాంశముగా వివరించబడి రెండవ పత్రికలోనయితే దీర్ఘశాంతముగల రక్షకునిగా వ్యాఖ్యానించబడెను.

యోహాను వ్రాసిన పత్రిక మొదటి దానిలో జీవవాక్యముగాను, రెండవ దానిలో క్రీస్తు విరోధి యొక్క గురిగాను మరియు మూడవ పత్రికలో శరీరధారియైన సత్యముగాను అను గ్రహింపబడినాడు. యూదా వ్రాసిన పత్రిక లోనయితే విశ్వాసి యొక్క నిరీక్షణగా ప్రకటించబడి చివరగా ప్రకటన గ్రంథములో విజేయుడైన దేవుని గొఱ్ఱె పిల్లగా వివరిం చబడినాడు.

ఆయనను గూర్చి నేటి మానవులేమని చెప్పు కొన్నను మత్తయి 16:15లో పేతురు అంగీకరించిన విధముగా సజీవుడైన దేవుని కుమారుడని మనము ఒప్పుకోవాలి. ఆ పేరు కోసము యీ లోకములో ద్వేషించబడినను రక్షణార్థమై చివరివరకు (మత్తయి 10:22 ప్రకారం) తట్టుకొని సకల మనుష్యుల యెడల పౌలువలె ఆయనకు సాధనముగా మారాలి (అపొ.కా. 22:15)

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# ఎవరికి మహిమ?

మనలో అనేకులు ప్రార్థనలు... వార్షికోత్సవములు... గృహకూటములు ఇలా ఏదో ఒక పేరున దేవుని ఆరాధిస్తూ పూజిస్తుంటారు. అట్టి వారిలో పెద్దలు, నాయకులు, సేవకులు లేక జ్ఞానులనుకున్నవారెందరో గలరు. దేవుని ఆరాధించుట, పూజించుట కంటే శ్రేష్ఠమైనదేదీ నా దృష్టిలో లేదు. ఇది మనందరికి ఆమోదయోగ్యమైనదే. అయితే ఇక్కడే ఓ తిరకాసుంది. అదేదనగా...దేవుని ఆరాధించుటకు ఏర్పరచుకొన్న ఆయాదినాలు వారివారి వ్యక్తిగత దినాల్లో ఏదో ఓ సంభవానికి సంబంధించినవిగా ఉండుట ఎంతవరకు సమంజసం? ఆలోచించాలి! అనేకులు వారింట్లో ఎవరిదో ఓ పుట్టిన రోజో లేక మరేదైనా ఓ రోజుకో ప్రాధాన్యతనిస్తూ ఆ రోజున ఆరాధనలు జరుపుట స్పష్టంగా చూడగలం. వారింట్లో ఓ సంభవానికి కారణమైన రోజుని దేవుని గుర్తుచేసుకొనుటకు వాడుకొనుట మంచిదా? లేక ప్రతి దినం సంతోషంగా ఉంటూ దేవుని ఆరాధించుట మేలా? అట్టివారే చెప్పాలి. ఏదో ఓ 'రోజుని' దేవునికి ఆపాదిస్తూ కార్యక్రమాలు జరిపితే ఆ మహిమ ఆ 'రోజుకి' చెందుతుందా లేక 'దేవునికి' చెందుతుందా? ఆలోచించండి! పుట్టిన రోజు, మరణించిన రోజు లేక మరో రకమైన రోజున ఆయా వ్యక్తులను గుర్తుచేసుకొంటూ సొంత కార్యక్రమాలు చేసుకోవచ్చు... ఇతరులతో పంచుకోవచ్చు. కాని ఆయా దినాల్లో మాత్రమే దేవుని ఆరాధించే విధంగా కన్పించే పెద్ద పెద్ద కార్యక్రమాలు తలపెట్టి నిర్వహించుట కడుశోచనీయం. అట్టి దినాల్లో సంఘ భవన ప్రారంభాలు, సువార్త కూటములు, సభలు జరుపుట వల్ల ఆ మహిమ ఎవరికి చెందుతుంది? ఆ దినాల్లో పుట్టిన లేక మరణించిన వారికా? దేవునికా? క్రైస్తవుల్లో ఇదెంత మాత్రము తగదు. క్రైస్తవులే ఇట్టి విధంగా దేవుని ఆరాధిస్తే అట్టి ఆచారవ్యవహారాల్లో ఉన్న ఇతరులకేం బోధిస్తారు? దేవుని అలా ఆరాధించిన వారు క్రైస్తవులా?! ఎట్టి పరిస్థితులలో కారనే వాక్యం చెబుతుంది.

వమీరు 'దినములను' 'మాసములను' 'ఉత్సవకాలములను' 'సంవత్సరములను' ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము 'వ్యర్థమైపోవునేమో' అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



మనిషి పరిశోధించుట ఎప్పుడు మొదలు పెట్టాడో తెలియదుగాని నిరంతరంగా సాగుతూనే ఉంది. ఏదో పరిశోధన పేరిట అనేక ఆవిష్కరణలు చేస్తూనే ఉన్నాడు. అందులో ముఖ్యమైన పరిశోధన ఈ విశ్వ ఆవిర్భావం ఎలా జరిగింది? అందుక్కారణాలు ఏంటి? ఈ క్రమంలోనే మరనేకమైన ఆవిష్కరణలు. ఇలా జరుగుతూనే ఉంటాయి. ఎప్పటికి అంతమయ్యేనో ఎవరికీ తెలియదు. ఇంత అద్భుత బ్రహ్మాండాన్ని ఎవరైనా చేసారా? లేక యాధృచ్ఛికమా? అనే అంశాలపై అనేక తర్జన భర్జనలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు ఏకాభిప్రాయాలతో ఉంటే, మరికొందరు భిన్నాభిప్రాయాలతో ఉన్నారు. ఆధ్యాత్మిక వాదులు మాత్రం దేవుడే ఈ అనంతసృష్టిని చేసారన్నది నమ్ముతారు. అది వారి ప్రగాఢ విశ్వాసం. కాని నమ్మకం వేరు, నిరూపణ వేరు. శాస్త్రజ్ఞులు నిరూపితమైన వాటినే నమ్ముతారు. ఆ దిశగా మనం కూడా ఓ సారి ఆలోచిద్దాం.

ఏదైనా ఒక వస్తువును ఎవరైనా ఆవిష్కరిస్తే అది ఉపయోగపడాలనే కనుగొంటారు కదా. ఆ వస్తువు వల్ల ఏఏ ఉపయోగాలు ఉన్నాయి? వాటి వల్ల కలిగే లాభాలు ఏంటి? ఆ పరిశోధకుడు ఏ అవసరత లోటుతో కనుగొన్నాడు? ఆ పరిశోధకుడు నిజంగా కనుగొన్నాడా లేక ప్రజలను మభ్యపెడుతున్నాడా? లేక కనుగొని ధన సంపాధనకు అలా ప్రకటిస్తున్నాడా? ఆ పరిశోధకుడి పుట్టు పూర్వోత్తారాలేంటి? ఇలా అనేక విషయాలను తెలుసుకొని ఒక క్రమ పద్ధతిలో ఆవిష్కరిస్తారు. చిన్న ఉదాహరణ మీకోసం... భూమి బల్లపరుపుగా లేదు గుండ్రంగా ఉందని చెప్పినందుకే శాస్త్రవేత్తను చంపేసిన లోకం మనది. అది నిజమని నిరూపితమైనప్పుడు నమ్మారు. గాని అప్పటికే ఘోరం జరిగి పోయింది. నిర్ధాక్షిణంగా చంపేశారు. కాబట్టి సరియైన నిరూపణలు లేకపోతే నమ్మని లోకంలో మనమున్నామని మర్చిపోకూడదు. సృష్టిని మనిషి చేయలేదు. అది మనకు తెలుసు. సృష్టి ఆవిర్భావం తర్వాతే మనిషి పుట్టాడని మనకు తెలుసు. ఇది నిరూపించబడింది. అంటే మనిషి కన్నా ముందే ఎవరో ఉన్నారని అర్థమౌతుంది. మనిషి మాత్రం కాదు. భూమి, సూర్యుడు, చంద్రుడు, ఇతర గ్రహాలు, నక్షత్రాలు యాదృచ్ఛికంగా పుట్టాయంటే నమ్మ వీలుకాదు. అసంభవం కూడా. వాటంతట అవి క్రమం తప్పకుండా తిరుగుతున్నాయంటే వాటికి ఒక నియమం ఉందని అర్థమౌతుంది. ఆ నియమం ఏర్పరిచిన వారు, వాటిని సృష్టించిన వారు ఒకరుండాలి. బైక్ గాని, కారు గాని వాటంతట అవే వెళ్లవు. అలా వెళ్లే టెక్నాలజీకి రాబోవు రోజుల్లో మనం వెళ్లవచ్చేమో గాని వాటికి నియమ నిబంధనలు ఏర్పాటు చేసిన వారుండాలి. లేకుంటే వాటంతట అవే నియమాలను ఏర్పరచుకోవు కదా. అలా ఏర్పరుచుకొనే అవకాశం వాటికి లేదు. కాబట్టి ఈ సృష్టిని ఓ తెలియని శక్తి నడిపిస్తుందని అర్థమౌతుంది. అది తెలియని శక్తేంకాదు. తెలిసిన, మనలో వెలసిన శక్తేనని నేనంటాను. సృష్టిని నడిపిస్తున్న ఆ శక్తే మనల్నీ నడిపిస్తుందని చెప్పుటలో సందేహమక్కర్లేదు. ఆ శక్తే దేవుడు. దేవుడు అంటే ఆయనో ప్రత్యేకమైన వారేంకాదు. మనలో ఇటువంటి ఆలోచనలు రేకెత్తిస్తున్న ఒకే ఒక వ్యక్తి.. అదృశ్యమైన దేవుని శక్తి. ఎందుకంటే మనకు కలిగే ఆ ఆలోచనల గూఢాంశాల ద్వారానైనా తన్ను తెలుసుకొంటారని దేవుని ఆశ. కాని ఆ ఆలోచనలోనే ఉండిపోతున్నారే గాని గూఢాంశం తెలుసుకోలేకున్నారు. ఇది ఎంతో బాధాకరం. అలా అనేకులు చీకటిలోనే ఉండిపోకుండా మనవంతు కృషి మనం చేయాలి. వారిని వెలుగులోకి తీసుకురావాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

## చాకిరేవు

-ఎడిటర్



# ప్రార్థనంటే విలువుందా?

**సిగ్గుపడక 'రాజులయెదుట' 'నీ శాసనములను' గూర్చి నేను మాటలాడెదను. ★**

ఇప్పటి దినాల్లో అనేకులు కేవలం తమ తమ జీవితాలు 'లోకంలో' ఆనందంగా గడుపుటకు అవసరమయ్యే వాటి కొరకే ప్రార్థిస్తున్నట్లు చూస్తుంటాం! ప్రార్థన అందరూ చేయాల్సిందే. ప్రార్థనను గూర్చి క్రైస్తవలోకంలో ఒకమాట తరచూ వినబడుతుంది. అదేమంటే... ఒకరు ఇంకొరని తమకై ప్రార్థించమని చెబితే దానికి అర్థం ఏదో ఒక విధంగా సహాయం చేయాలనట! ప్రార్థించమని అడుగుటంటే కేవలం సహాయం చేయమని అర్థించుటేనట! అదే నిజమైతే అటువంటి ఉద్దేశం గలవారి ఆశను దేవుడు తీరుస్తాడా? సహాయం పొందుట కొరకు ప్రార్థనను అడ్డుపెట్టుకోవచ్చా? వ సహోదరులారా మా కొరకు ప్రార్థన చేయుడి. అంటే సహకరించండని పరోక్షంగా చెప్పుటేనని క్రైస్తవలోకంలో అత్యధిక మిషనరీల భావన. సహకారం కోసం ప్రార్థనను అడ్డుపెట్టుకొన్నవారు ప్రార్థనాశక్తిని ఎరుగనివారే! ప్రార్థనంటే దేవునితో మాట్లాడుటని క్రైస్తవ పెద్దలెందరో చెప్తుంటారు. దేవునితో మాట్లాడు అవకాశం మనకు ప్రార్థనిస్తే ఆ అవకాశాన్ని ఆశాశ్వతమైన ఈ లోక సంబంధమైన వాటిని అడుగుటకు వాడుకోవచ్చా?! ఒక వేళ అడిగారనుకోండి వాటిని దేవుడిస్తే వాటిని అనుభవించుటకు మన శరీరారోగ్యం బాగుండాలి కదా! అప్పటివరకు జీవించి ఉండాలి కదా? లోకానికి సంబంధించినవి మనం చేసుకొన్నవి. వాటిని మనం సంపాదించిన దనంతో కూర్చుకోవచ్చు. వాటికంటే మంచి వాటినీ కొనుక్కోవచ్చు. కాని శరీరానికి సంబంధించిన ఆరోగ్యాన్ని, కుటుంబ సంక్షేమాన్ని ఎవరిస్తారు? దేవుడేకదా. శరీరానికి సంబంధించి ఏ రుగ్మత వచ్చినా ధనంతో బాగుచేసు కోగలమనకొనుట కేవలం అమాయకత్వం మాత్రమే. అదే నిజమైతే ఈ లోకంలో ధనవంతులెవరూ అనారోగ్యంతో ఉండరు, చావుకులోనవరు. కాబట్టి మన వల్ల కానివాటిని అనగా మానవులకు అసాధ్యమైన వాటికొరకు దేవుని వేడాలి. అతి స్వల్ప విషయాలనకొరకు ఎదుటి వారిని ప్రార్థించమని అడుగుతూ వారికి లోకువ కారాదు. అత్యున్నతమైన దేవునితో మాట్లాడునప్పుడు మనం కోరేది అత్యున్నతంగానే ఉండాలని గుర్తుంచుకొనుట అవశ్యం. ఉదాహరణగా వీధికాలువకు గట్టుకట్టించమని మనతో ముఖాముఖిగా మాట్లాడుటకు అవకాశమిచ్చిన ముఖ్యమంత్రిని అడుగుతామా? అడగలేముకదా. వీధికాలువలను గూర్చి వార్డు మెంబర్లను అడగాలి. అలాగే పనిని బట్టి మనమడిగే నాయకుల స్థాయి మారుతుంది. ఇప్పుడైనా ఆలోచించండి! అందరికి అధికారి, పరిపాలకుడైన ప్రభువును అడిగేది ఎట్టి విధమైనదిగా ఉండాలో! మా కొరకు ప్రార్థించండి అని ఒకరి కొకరు 'ఫ్యాషను'గా చెప్పుకొనుట అత్యంత బాధాకరమని దేవుని మనసెరిగిన క్రైస్తవ పెద్దలెందరో అభిప్రాయపడుతున్నారు. వారి మాటల్లో గల ఆవేదనే నేను మీకీ శీర్షిక వ్రాయుటకు అవకాశం కల్పించింది. ప్రార్థించండి! అని ఇకపై ఎవరూ ఎదో మామూలుగా అనరాదని వారభిప్రాయమే కాదుగాని నా అభిప్రాయం కూడా. వారి మాటల్లో నాకైతే ఎంతో నిజం కనబడుతోంది. మీకెలా అన్పిస్తుందో మాకు వ్రాయండి. అనేకుల అభిప్రాయాలు మరెందరో ప్రభువునెరుగుటకు మేలు చేస్తాయని మా నమ్మకం. మనం కోరేవి దేవుని దృష్టిలో గొప్పవిగా కనబడాలి. అవి దైవోద్దేశాన్ని నెరవేర్చునవై ఉండాలి. మన ఉద్దేశాలను నేరవేర్చుకొనుటకు కోరేకోర్కెలు దేవుడెప్పటికి తీరుస్తాడో చెప్పలేం. ఆయన చిత్త ప్రకారం మనమేది అడిగినా అది వెంటనే నెరవేర్చే దేవునినే మనం కలిగియున్నామని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఆయనకు మనం పిల్లలం. పిల్లలకోర్కె తీర్చుట తండ్రికిష్టమే. కాబట్టి మనకోరే కోరిక వల్ల వచ్చినవేవైనా మనల్ని దేవునికి దూరం చేస్తాయెమోనని జాగ్రత్తగా చూచుకోవాలి. దేవునిని, ఆయనను ఆనందింపజేసే విధంగాను, దేవుని పనులు నెరవేర్చుటకు ఉపయో గకరమైనవిగాను ఉన్నవాటిని మనం కోరితే దేవుడు తప్పక అనుగ్రహిస్తారు. అది తెలిసినా మనలో కొందరు ఎన్నాళ్ళనుండో ప్రార్థిస్తూ అడుగుతున్ననూ పొందని వారుగానే కనబడతారు. ఇంకొందరు గొప్పగా ప్రార్థిస్తామని చెప్తుంటారు. ప్రార్థనకే అధిక సమయం వెచ్చిస్తామని చెప్పువారును గలరు. కాని వారి ప్రార్థనలకు జవాబులేదంటుంటారు. అంటే వారి కోర్కెకలు తీరుట లేదని గ్రహించవచ్చు. ఎందుకిలా జరుగుతుందని వారికై వారు ఆలోచించుకోవాలి.

అంతగా మేము ప్రార్థిస్తున్నను శ్రమలెందుకు వస్తున్నాయని అట్టి వారు ఆలోచించుకోవాలి. వీరిలో మరికొందరైతే దేవుని పనులు చేస్తున్నామని చెప్తుంటారు. అంటే ధర్మాలు, సహాయాలు, రోగులకొరకు సహాయం, దేవునికే ఆలయాలు, అన్నదానాలు మొదలగు నవన్నమాట! అయినను వారి క్రియలు వారిని అనేక సార్లు కాపాడలేక పోవుటను చూస్తుంటాం. అటువంటివారు ఒకటి ఆలోచించాలి. దేవుని పనులంటే అవేనా? అవే అయితే అటువంటి పనులు క్రైస్తవేతరులెందరో చేస్తున్నారు. వారికి వీరికి తేడాఏంటి? వారికి బైబిలు లేదు. యేసుక్రీస్తునెరుగరు. తేడా ఇరువురి మధ్య బైబిలు కనబడుతుంది. తద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తుని తెలుసుకుంటుంటారు. తెలుసుకుంటున్న వీరు క్రీస్తు పనులు సంపూర్తి చేయాలికదా. చెయ్యాలంటే క్రీస్తు ఏమి చేయయ్యమన్నారని గ్రహిస్తే... సర్వలోకానికి వెళ్ళి సువార్త చెయ్యమన్నారు. అందువల్ల మన బ్రతుకుకాలంలో క్రీస్తుసువార్త మనకందుబాటు లో ఉన్నలోక భాగంలో ప్రకటించాలి. అందులో భాగమే అనాథలను విదవంద్రులను ఆదరించుట. దేశాధికారులను నాయకులను గౌరవించుట. దేశసార్వభౌమత్వాన్ని కాపాడుట. దేశాభివృద్ధిలో పాలుపంచుకొనుట. తద్వారానే క్రైస్తవులకున్న ప్రేమను లోకానికి కనబర్చగలం. అట్టి ప్రేమ మనకు కేవలం యేసుక్రీస్తును నమ్మి అనుసరించుటవల్ల మాత్రమే లభించిందని లోకానికి సాక్ష్యంగా మన జీవితం సాగాలి. మనం లోకంలో క్రీస్తుకు సాక్షులం. మనకుంటుంబాలతో సహదేవుని మహిమ పరచాలి. అటువంటి ప్రేమ మనం కుటుంబాలతో సహా కలిగివుంటే మనమేమి అడిగినను మనయందు మహిమ పొందుటకు ఆయన నెరవేర్చును. మన తప్పులను అనుక్షణం క్షమిస్తూ సరిచేస్తూ మనల్ని లోకానికి ఘనంగా చూపే దేవున్నే మనం కలిగున్నాం. మనమలా జీవిస్తూ ప్రార్థిస్తాద్దాం! ప్రార్థనకు జవాబు వెంటనే పొందుదాం!! మా కొరకు ప్రార్థించండి! అని ఎదుటివారిని అడిగినవారు వారి కొరకు ప్రార్థిస్తున్నారా అన్నది ఎవరికి వారు చూసుకోవాలి. ప్రార్థించనున్నప్పుడు కొన్ని అక్కరలు చెబుతారు. వారికోసం ఎదుటివారు ప్రార్థిస్తే వీరి అక్కరులు తీరుతాయని నమ్మకం. వీరి అక్కరలు తీరితే వీరు అన్ని విధాలా అభివృద్ధి పొందితే ఎదుటివారు వీరికి కనబడ్తారా అన్నదీ ఓ ప్రశ్నే. క్రైస్తవులలా ఉండరాదు. ఒకరి బాగుకోసం ఇకరు 'మనస్పూర్తిగా' ప్రార్థించువారే క్రీస్తు మనసెరిగినవారు. అపుడే మన బ్రతుకుల్లో దైవశక్తితో అద్భుతాలు చూస్తాం. అనేకులకు కనబర్చుతాం. అందరము సమృద్ధిగా ఉంటూ ఏకాత్మ కలిగినవారమవుతాం. ప్రార్థనలవల్ల మనకు ఏమి లభించినా అది ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు ఉపయోగించాలి. అపుడే మనము, మనకుటుంబాలు బహు ఆశీర్వాదానికి లోనై 'మహిమ' పరచబడతాయి. అట్టి ఆశీర్వాదం పొందుటకైనా మన కున్నదాంట్లోనే 'ప్రభువు వాక్యముశీఘ్రముగా వ్యాపించుటకు సహకరిద్దాం. దేవుని లేఖనాన్ని నెరవేరుద్దాం.'

**తుదకు సహోదరులారా! మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి. ★**

**మీరు సంపూర్ణులు కావలెననియే ప్రార్థించుచున్నాము. ★**

**లోకోక్తులు:** ❖ మానురాగాలు పలచబడితే చిన్న పొరపాట్లే పెద్ద తప్పులుగా కనిపిస్తాయి ❖ ఆత్మ విశ్వాసంతో కృషి చేస్తే అందుకోని శిఖరాలుండవు. - అబ్రహాం లింకన్ ❖ పతిక్షణం మనం విద్యార్థులమే అనుకుంటే, పరిజ్ఞానం సంపూర్ణంగా మనచేతిలో ఉన్నట్లే.




**జూలై 16**

❖ క్రీ.శ.1972లో తొలిమహిళా ఐ.పి.ఎస్. అధికారిగా కిరణ్‌బేడీ నియామకం అయ్యారు.

**జూలై 17**

❖ క్రీ.శ.1996లో మద్రాసు పేరును 'చెన్నై'గా మారుస్తున్నట్టు నాటి తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించారు.

**జూలై 18**

❖ క్రీ.శ.1980లో మద్రాసు దూరదర్శన్ కేంద్రం మధ్యాహ్నం పూట ఓ గంట పాటు రంగుల్లో టీవీప్రసారాలను అందించడం మొదలుపెట్టింది. కొన్నాళ్లపాటు ఈ ప్రసారాలు మద్రాసు, ఢిల్లీ దూరదర్శన్ కేంద్రాలకే పరిమితమయ్యాయి. క్రమంగా అన్ని నగరాలకూ విస్తరించాయి.

**జూలై 19**

❖ క్రీ.శ. 1969లో భారతప్రభుత్వం 14 బ్యాంకులను జాతీయం చేసింది.

**జూలై 21**

❖ క్రీ.పూ. 356లో ప్రాచీన ఏడు వింతల్లో ఒకటైన 'టెంపుల్ ఆఫ్ ఆర్టెమిస్'ను హీరోస్ట్రేటస్ అనే యువకుడు తగలబెట్టాడు. ఎలాగైనా సరే తన పేరు చరిత్రలో నిలిచిపోవాలన్న తపనతో అతడు ఈ ఘోరానికి ఒడిగట్టాడు.

❖ క్రీ.శ. 1960లో సిరిమావో బండారునాయకె శ్రీలంక ప్రధాని పదవి చేపట్టారు. ప్రపంచంలో ప్రధాని పదవి చేపట్టిన తొలి మహిళ ఆమె.

**జూలై 22**

❖ 50వేలకు పైగా సైన్యంతో 1676లో దక్షిణ దిగ్విజయయాత్ర ప్రారంభించిన ఛత్రపతి శివాజీ అనేక రాజ్యాలను జయిస్తూ 1678 జూలై 22న తమిళనాడులోని వెల్లూరుకోటపై విజయ కేతనం ఎగురవేశాడు.

**జూలై 23**

❖ క్రీ.శ. 1906లో చంద్రశేఖర్ ఆజాద్ జననం.

❖ క్రీ.శ. 1929లో ఇటలీలోని ఫాసిస్టు నియంత ప్రభుత్వం విదేశీపదాలపై నిషేధం విధించింది. అన్యభాషా పదాలు ఉచ్చరించేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించింది.

**జూలై 24**

❖ క్రీ.శ. 1935లో చిన్నపిల్లల రైలును ప్రపంచంలో తొలిసారి రష్యాలో ప్రవేశపెట్టారు.

❖ క్రీ.శ. 1911లో ఇన్‌కా నాగరికత కాలంనాటి 'మాచుపిచ్చు' (పెరూ) నగరాన్ని అమెరికన్ పురాతత్వ శాస్త్రవేత్త హిరామ్ బింగ్‌హామ్ కనుగొన్నాడు.

**జూలై 25**

❖ క్రీ.శ. 1978లో ప్రపంచంలో మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీ జననం(ఇంగ్లాండులో).

❖ క్రీ.శ. 1984లో రష్యన్ వ్యోమగామి స్వెత్లానా సవిత్స్యాయ స్పేస్‌వాక్ చేసిన మొదటి మహిళగా చరిత్రకెక్కింది.

**జూలై 26**

❖ క్రీ.శ. 2000లో 14ఏళ్లలోపు పిల్లలను ప్రభుత్వోద్యోగులు ఇంటిపనికి పెట్టుకోకూడదని, అలా చేసిన వారిపై కఠినచర్యలు తప్పవనీ కేంద్రం ప్రకటించింది.

**జూలై 28**

❖ క్రీ.శ. 1921లో విదేశీవస్త్రాల్ని బహిష్కరించాలని అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ తీర్మానించింది

**జూలై 29**

❖ క్రీ.శ. 2005లో 'ఎరిస్' అనే (పదో) గ్రహాన్ని కనుగొన్నట్టు ఖగోళశాస్త్రజ్ఞులు ప్రకటించారు.

**జూలై 31**

❖ క్రీ.శ. 1976లో అంగారక గ్రహం నుంచి వైకింగ్-1 రోదసినౌక పంపిన 'ఫేస్ ఆన్ మార్స్' ఫొటోను నాసా ప్రపంచానికి ప్రదర్శించింది.

# క్రీస్తు యొక్క వధువు

పరిశుద్ధ గ్రంథం క్రొత్తనిబంధనలో సంఘముయొక్క ప్రారంభము మరియు దాని నిర్మాణము గూర్చి ఎంతో బాగా తెలిసుకోగలము. సంఘమనగా యేసుక్రీస్తు శరీరమైయున్నది. నీవు నేను మరియు రక్షణ పొందిన ప్రతి విశ్వాసి సంఘములో భాగముగావున్నాము. సంఘము అనేక రీతులుగా పోల్చబడి (సాదృశ్యముగా) యుండుట మనము దేవుని వాక్యములో చూడగలము.



బిషప్.ఎం.ఎ.పాల్

**సంఘము యొక్క సాదృశ్యములు**

**క్రీస్తుశరీరము** - ఎఫెసీ 1:22-23, కొలసీ 1:24

**పరిశుద్ధుల సమాజము** - కీర్తన 89:7

**యధార్థవంతుల సభ** - కీర్తన 111:1

**యెహోవా నాటిన కొమ్మ** - యెషయ 60:21

**దేవుని సంఘము** - అ.కార్య 20 : 28

**జేష్టుల సంఘము** - హెబ్రి 12:23

**జీవము గల దేవుని సంఘము** - 1 తిమోథి 3:15

**జీవముగల దేవుని పట్టణము** - హెబ్రి 12:22

**పావురము** - ప. గీ 2:14, 5:2

**పరలోకమందును భూమియందును గల కుటుంబము** - ఎఫెసీ 3:15

**దేవుని మంద** - యెహెజ్కేలు 34:15, 1 పేతురు 5:2

**దేవుని కట్టడము** - 1 కొరింథి 3:9

**దేవుని స్వాస్థ్యము** - యోవేలు 3:2, 1పేతురు 5:3

**దేవుని వ్యవసాయము** - 1 కొరింథి 3:9

**బంగారు దీప స్తంభము** - ప్రకటన 1:20

**దేవుని నివాసము** - ఎఫెసీ 2:22

**పరలోక సంబంధమైన యెరుషలేము** - గలతీ 4:26, హెబ్రి 12:22

**పరిశుద్ధ స్థలము** - యెషయ 57:15

**గొఱ్ఱెపిల్ల భార్య** - ప్రకటన 19:7, 21:9

**నూతన యెరుషలేము** -ప్రకటన 21:2

**దేవుని ఆలయము** - 1కొరింథి 3:16

ద్రాక్షావల్లి - యోహాను 15:1,2

**వధువు లేక పెళ్లికుమార్తె సాదృశ్యము**

సంఘము వధువు లేక పెళ్ళికుమార్తెగా కూడా సాదృశ్యముగా ఉన్నది.

వధువు సంఘము యేసుక్రీస్తు యొక్క సారూప్యములోనికి మలచబడుటకు పిలువబడినది. ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారునితో సారుప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను -రోమా 8:29, ఎఫెసీ 4:11-13

ఏదేను వనములో దేవుడు ఆదాము కొరకు ఒక వధువును సృష్టించెను. ఆయనకు సాటియైన సహాయము కలుగజేసెను -ఆది 2:18

వధువు అనగా "సరియైనదిగా, యుక్తమైనదిగా, అమర్చబడినదిగా మరియు దత్తత చేయబడినదిగా" లమ్‌సా అనే ఇంగ్లీషు తర్జుమా తెలియజేయుచున్నది.

1. దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య వైవాహిక బంథము అనేది ప్రత్యేకించి నూతన నిబంధన ఆలోచన మాత్రమే కాదు గాని ఇది పాత నిబంధనలో కూడా ప్రత్యక్షపరచబడిన ఆలోచన.

నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు అని దేవుడు తన ప్రజలతో మాట్లాడుచున్నాడు - యెషయ 54:5 యెజె 62:3-5, హోషెయ 2:19-20.

2. యేసు తనను తానే పెండ్లికుమారునిగా ప్రత్యక్షపరచుకున్నాడు.

3. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుని గూర్చి చెప్పుచు పెండ్లికుమారునిగా వర్ణించెను. యోహాను 3:28-30.

4. పవిత్రురాలైన కన్యకగా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్మును ప్రధానము చేసితిని అని పౌలు చెప్పుచున్నాడు. 2 కొరింథి 11:2

5. చివరిగా వధువు యేసుక్రీస్తులో వివాహమైనట్లు మనము చూడగలము. ప్రకటన 19: 6-8,21:2, 9-11.

6. వధువు అన్నప్పుడు స్త్రీలు మరియు పురుషులు తికమక చెందవలసిన అవసరము లేదు. స్త్రీ మరియు పురుషులు ఇద్దరు దేవుని కుమారులుగా బైబిల్ గ్రంథములో పిలువబడుచున్నారు. దేవునితోగల సంబంధములో పురుషులు, స్త్రీ అని భేదము లేదు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించియున్నారు. గలతీ 3:26-28.

7. వధువు యేసుక్రీస్తును సంపూర్ణమైనదిగా అర్పించుకొనినది. ఇది ఉన్నతమైన మర్మము- క్రీస్తును గూర్చియు, సంఘమును గూర్చి చెప్పబడుచున్నది.

1 కొరింథి 15 : 45-49లో ఆదాము (తప్పిపోయిన వాడు) మరియు యేసు (పరలోకమునుండి వచ్చిన రెండవ మనుష్యుడు) గూర్చిన ఉపమానము ఇయ్యబడినది. దేవుడు మొదటి ఆదాము కొరకు తగిన యుక్తమైన వధువును అనుగ్రహించెను. ఆలాగుననే ఆయన కడపటి ఆదాము అయిన యేసుక్రీస్తుకు తగిన వధువును సిద్దపరచుచున్నాడు.

క్రీస్తు వధువు ఎవరు? క్రీస్తు యొక్క వధువని సంఘమును గూర్చి మాట్లాడినప్పుడు ఈ లోకములో జీవిస్తున్న మనము క్రీస్తు యొక్క వధువుగా ఆయనతో సంబంధము కలిగి యుండాలి. అందరూ పరలోకపు పెండ్లికుమారునితో అద్భుతమైన, అన్యోన్యమైన, సన్నిహిత సంబంధము కలిగి యుండలేరు.

1. క్రైస్తవులందరూ క్రీస్తులో వివాహము కొరకై ప్రధానము చేయబడిరి. కాని అందరూ క్రీస్తును నమ్మకముగా మరియు పరిశుద్ధమైన భక్తిలో కొనసాగలేకపోతున్నారు. కొంతమంది క్రీస్తు మీద కాకుండా ఇతర వాటి మీద వారి ఆపేక్షను పెట్టుకొనియున్నారు. అది ఆత్మీయ వ్యభిచారము. ఇది మనకు తగిన జీవితము కాదు - యాకోబు 4:4.


2. ఎల్లప్పుడు ప్రార్థన చేయుచు మెలకువగా ఉండాలి - లూకా 12:36. క్రీస్తు యొక్క వధువు మచ్చయైన, కళంకమైన లేక పరిపుర్ణంగా వుండునట్లు సిద్దపడాలి - ఎఫెసీ 5:25-27.

3. అంత్యకాలములో సంఘము కొలబద్దతో తూచబడును. ఆ కొలబద్ద ప్రమాణ విలువ యేసుక్రీస్తు సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతగా వుండాలి. అందు కొరకే సంఘము యొక్క పరిపూర్ణత కొరకు పౌలు ప్రార్థన చేయుచున్నాడు. సంపూర్ణులై ఉండాలి అని 2 కొరింథి 13 :11లో చెప్పుచున్నాడు.

**తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!**
**- బ్రదర్ వైకెయార్ రచన దేవుని వాక్యానుసారంగా... తదుపరి 'క్రైస్తవనాడు' ల్లో.**

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ అబ్రహాం లింకన్‌ను హత్య చేశారని అందరికీ తెలుసు కానీ, ఆయన పెంచుకున్న 'ఫిడో' అనే కుక్కను కూడా హత్య చేశారని చాలా మందికి తెలియదు.




❖ మనిషి తన జీవితకాలంలో నడిచిన సరాసరి దూరం భూమి చుట్టు కొలతకు రెండింతలు ఉంటుంది.

❖ అతి తక్కువగా నిద్రపోయే జంతువులు ఏనుగులు. అవి రోజుకు కేవలం రెండు గంటలే నిద్రపోతాయి.



❖ నీరు గడ్డకట్టడం సహజమే కానీ జలపాతం గడ్డకట్టుట ఓ వింతే. 1848, 1911, 1932 లలో నయగరా జలపాతం గడ్డకట్టి పోయిందట.



❖ ఆరోగ్యంగా ఉన్నవారి గోళ్లు సంవత్సరానికి రెండు సెంటీమీటర్లు పెరుగుతాయి.

## అమ్మో...... పాము

❖ నిజమైన మాంసాహారులంటే పాములే. ఎందుకంటే అవి గుడ్లు లేదా ఇతర ప్రాణులనే తింటాయి తప్ప మొక్కలకు సంబంధించినవి అంటే.... పండ్లు, ఫలాలు, ఆకులు అసలు ముట్టనే ముట్టుకోవు.

❖ టాస్మేనియాలో మూడు రకాల పాములు మాత్రమే ఉంటాయి. అన్నీ మహా విషపూరితమైనవి. వాటి బారిన పడినవాళ్లు ఎవరూ బతకలేదట.



❖ కొన్ని పెంపుడు పావురాలు ఆహారం కోసం బయటికి వెళ్లినప్పుడు తిరిగొచ్చే దారిని గుర్తుంచుకోవడానికి తక్కువ ఎత్తులో ఎగురుతూ పోతాయట.





❖ శీతాకాలంలో ఈఫిల్‌టవర్ ఆరు అంగుళాలు ముడుచుకుపోతుంది. వేసవికాలంలో ఎప్పట్లాగే ఒరిజినల్ ఎత్తుకు వచ్చేస్తుంది.

❖ నాలుక తడారిపోయినప్పుడు (నోట్లో లాలాజలం లేనప్పుడు) ఎలాంటి రుచిని గుర్తించలేదు.

❖ చాలా దేశాల్లో గ్రీటింగ్ కార్డ్‌పై సంతకం చేసేటప్పుడు తమ ముద్దు పేరునే వాడతారట. అమెరికాలో ఎనభై శాతం మంది తమ పెట్‌నేమ్ తోనే సంతకం చేసి పంపిస్తారు.



❖ వెల్లకిలా పడుకుని హాయిగా నిద్రపోయేది ఒక్క మనుషులు మాత్రమే. జంతువులకు గానీ, పక్షులకు గానీ ఆ అవకాశం లేదు.

అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్ - బ్రదర్ వైకెయార్ రాబోవు 'క్రైస్తవనాడు' లో



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# శరీరధారి దేవుడా..!?

(ఇది గతంలో ఇవ్వబడిందే. కొద్దిపాటి మార్పు చేర్పులతో మరోసారి ఇస్తున్నాం.)

లోకంలో ఆధ్యాత్మిక నాయకులెందరో! ఆ లెక్కకు అంతేలేదు. అందులో అనేకులు లోకుల దృష్టిలో దేవుళ్లుగా దేవతలుగా చలామణి అయిపోతున్నారు. అట్టివారిలో అనేకులపై కుప్పలుతెప్పలుగా విమర్శలు వస్తున్నాయి.వాటిపై కొందరు స్పందిస్తే మరి కొందరు తమకేంపట్టనట్లు ఉండిపోతుంటారు. విమర్శలు వచ్చినప్పుడు వివరణ ఇచ్చుట విజ్ఞుల లక్షణం.కొన్ని చోట్ల అట్టి నాయకుల భక్తాగ్రేశ్వరులు విమర్శించినవారిపై దండయాత్రలు గావిస్తుంటారు. దీన్ని ఆ నాయకులూ ఖండించరు. తద్వారా ప్రజల్లో మరనేక ప్రశ్నలు రేగుతుంటాయి. జవాబు చెప్పేవారే అరుదు. ఆధ్యాత్మిక నాయకులన్నవారు ఎలా ఉండాలి? ఎలా ఉంటే వారు ఆధ్యాత్మిక నాయకులుగా గుర్తించబడగలరు? లోకులు వారినెలా గౌరవిస్తారు? ఆ గౌరవం శాశ్వతంగా ఉండాలా? వద్దా? ఇత్యాది వివరణల సమాహారమే ఇప్పుడు మీరు చదువబోయేది.

> ❑ ఆస్తులు పోగేసుకున్న వారు ఆధ్యాత్మిక నాయకులా?
> ❑ విలాసవంతమైన భవన సముదాయాలున్న వారు దైవాంశ సంభూతులా? ❑ చుట్టూ భజన పరులను ఏర్పరచుకున్న వారు దేవుని గూర్చి ఏం చెబుతారు? ఎలా చెబుతారు?
> ❑ భక్తి ముసుగులో వేలాది కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుంటే 'దేవుడు' చూస్తూ ఎలా ఊరకుంటున్నారు?

అన్యాయాన్ని, అక్రమాల్ని, మోసాల్ని దేవుడు చూస్తూ ఊరుకోరన్నది భక్తుల నమ్మకం. అవును, అది నిజం. లోకంలో దేవుని చట్టం మాత్రమే సంపూర్తిగా అమలౌతుందన్నది జరిగిన, జరుగుతున్న విషయాలను పరిశీలనగా చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. ఎక్కడిదాకో అవసరం లేదు గాని మన ఊరు.. మన ప్రాంతం.. మన రాష్ట్రం.. మన దేశం వరకు గమనిస్తే చాలు. దేవుని చట్టం సక్రమంగా అమలు జరుగుతోందని గమనించగలం. మనం వద్దన్నా దైవచిత్తానుసారంగా ఈ లోకం పయనిస్తుంది.

దేవుని చట్టం అమలౌతుంటే ఇన్ని అన్యాయాలు, అక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి? దేవుడెందుకు అడ్డుకోలేకున్నాడని చాలామంది సామాన్యంగా అడుగుతుంటారు. దేవుడెప్పుడూ చూస్తూ ఊరుకోరు. లోకంలోనున్న వారందరూ ఆయన పిల్లలే. పిల్లలు, పెద్దల్లో కొందరు తప్పులు చేస్తున్నారు. మరికొందరు హత్యలే చేస్తున్నారు. అయినంత మాత్రాన వారిని చంపేస్తున్నామా? లేదు కదా! హత్య చేసిన పిల్లవాని తల్లిదండ్రులు ఏమాత్రం సంకోచించకుండా తమ బిడ్డ అలాంటివాడు కాదంటున్నారు. విడిచిపెట్టాలంటూ వేడుకొనుట మనం చూస్తున్నాం. తప్పుచేసిన పిల్లవాని తలిదండ్రులకే తమ బిడ్డపై అంతప్రేముంటే, దేవునికి మనపై మరింత ప్రేముండదా? తప్పక ఉంటుంది. అందువల్లే ఆయన మనయెడల 'దీర్ఘశాంతము' చూపుతున్నారని బైబిల్ భరోసా ఇస్తుంది. చెడ్డవారు చనిపోవడం దేవునికిష్టంలేదు. వారు మారాలన్నదే దేవుని కోరిక. ఆయన 'దీర్ఘశాంతము' తప్పుచేసినవారి మార్పుకు ఆయనిచ్చు సమయం. దేవుడు దీర్ఘశాంతుడే గాని 'శాశ్వతశాంతుడు' కాదన్నది గమనార్హం. అందువల్లే మార్పుచెంది సమాజానికి మేలు చేయని దుర్మార్గులెందరో దుర్మార్గంగానే కాల గర్భంలో కలిసిపోయారు. వారి దుర్మార్గమే వారిని పొట్టనబెట్టుకుంది. అది దేవుని చట్టం. దానికి ఎవరూ అతీతులు కారు.. కాలేరు.

దేవుని చట్టం అంతగా అమలౌతున్న ఈ లోకంలో ఏకంగా దేవుని పేరటే మోసాలు చేస్తే చూస్తూ ఎలా ఊరకుంటారు? ఎట్టి పరిస్థితుల్లోనూ ఊర కునే దేవుడు కారాయన. దేవుని పేరట మోసాలు చేయువారు సమాజానికి కీడుగా ఉండలేరు. కొంతలో కొంతైనా సమాజ శ్రేయస్సుకు పాటు పడతారు. అది వారియెడల దేవుని క్షమకు కారణమౌతుం దన్నది పండితులైన భక్తుల భావన.. వివరణ. దుర్మార్గాలు చేస్తూ సమాజానికి పీడగా మారిన వారికి కలిగే శిక్షకు వారు పాత్రులేగాబట్టి ప్రజలు వారికి జరిగిన దాన్ని గురించి అంతగా పట్టించుకోరు. అదే ఆధ్యాత్మిక నాయకులైన వారు దేవుని పేరట చేయు మోసాలకు తగిన శిక్ష అనుభవించునప్పుడు ప్రజల్లో వారిపట్ల ఏహ్య భావం నెలకొంటుంది.

అప్పటి వరకు వారినెంతగానో గౌరవిస్తూ, పూజిస్తున్న వారే వారి అన్యాయ అక్రమాలు వెలుగు చూచినప్పుడు బాధపడతారు. దేవుని పేరట ఇంత మోసమా? అంటు చర్చలు జరుపుకుంటారు. వారే ఇలా అయితే ఇక వారిని నమ్మిన వారి పరిస్థితి లోకంలో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. మీరు పూజించిన నాయకుడు అంత మోసగాడా? ఆయనకు అన్ని జబ్బులుంటే ఇక మీకేం ఆరోగ్యాన్నిస్తాడు? తదితర ప్రశ్నలతో చుట్టూ ఉన్నవారు ప్రశ్నించుట వల్ల ఆయా ఆధ్యాత్మిక నాయకులను గుడ్డిగా వెంబడించేవారు సమాధానం చెప్పలేకపోవుటా చూస్తున్నాం. సతమతమగుటా చూస్తున్నాం. ఒక్కోసారి ఆయా నాయకుల భక్తులు సిగ్గుతో తలదించుకొనుటా చూస్తున్నాం.

ఆధ్యాత్మిక నాయకులన్న వారు ఎలా ఉండాలన్న దానికి ఒక్కొక్కరు ఒక్కోలా భాష్యం చెబుతారు. ఎవరేం చెప్పినా దేవుని పేరట లోకంలో సేవలు చేస్తున్నవారైనా, పూజింపబడుతున్న వారైనా పొరుగువారిని ప్రేమించాలి. తరతమ బేధాలుండ రాదు. ధనాపేక్ష కూడదు. తమకు భక్తుల ద్వారా వచ్చిన ధనకనకవస్తు వాహనాదులేవైనా వాటిని అక్కంగల ఇతరులకు ఇవ్వాలి. తద్వారా అందరిలోనూ అభివృద్ధిని చూడాలి. ఒకరియెడల ఒకరికి సోదర భావం పెంపొందింపజేయాలి. తమకోసం విలాసవంత భవనాలు కట్టించుకొన్న ఆధ్యాత్మిక నాయకులు అవివేకులేనన్నది విమర్శకుల వాదన. వారికా సొమ్ము భక్తులిచ్చింది. అది వారికి భవన సముదాయాలుగా మార్పు చెందితే ఎవరికి లాభం? సాటి వారికి సహాయపడని భక్తి భక్తేనా? తాము నిర్మించుకున్న మహాసౌధాలు కొన్నాళ్లు ఉంటాయేమో గాని తామెన్నాళ్లుంటారో వారికి తెలుసా? ఎవరి కాలమెప్పుడొస్తుందో ఎవరికీ ఎరుకలేదు. అందరికి తెలిసిన ఈ మాట ఆధ్యాత్మిక నాయకులన్న వారికి తెలియదంటామా? తెలుసుకదా. వారి బోధలు అవేకదా. వారు చనిపోయిన తర్వాత ఆ మహాసౌధాల్లో ఎవరుంటారు? అవి మాత్రం శాశ్వతంగా ఉంటాయా? ఉండవు! ఆ మాత్రం దానికి భక్తుల సొమ్ముతో మహాసౌధాల నిర్మాణాలెందుకు? తమ తమ ఆధిక్యత, దర్పాన్ని వెలిబుచ్చుటకా? ఆధ్యాత్మిక నాయకులకు అవి ఉండరాదన్నది విమర్శకుల వాదనే. వారు తమ బ్రతుకుల్లో దేవుని చూపాలి. దేవుడు లోకాన్ని పూర్తిగా మనకిచ్చారు. ఏదీ కోరలేదు. మనమే ఆయన ఇల్లు. "మానవ దేహాలే దైవాలయాలు''. ఇది బైబిలు చెప్పిన నిజం.

శకపురుషునిగా లోకస్థులచే గుర్తించబడి, గౌరవించబడుతూ మాబోటి అనేకులచే పూజింపబడుతున్న యేసుక్రీస్తు జీవితమే ఆధ్యాత్మిక నాయకులకు మాదిరి కావాలన్నది క్రైస్తవ పండితుల భావన. ఆయన తన కొరకు ఏమీ కోరలేదు. తలవాల్చుకొనుటకు చోటులేదని సాక్ష్యమిచ్చుకున్న ఆధ్యాత్మిక నాయకుడాయన. సేవకు భక్తులచే ఇవ్వబడుతున్న ధనం కూడా తన యొద్ద ఉంచుకోలేదు. తన శిష్యుల్లో ఒకడు ఆ విషయాలు చూచుకొనేవాడు. ధన ప్రేరేపితుడైన ఆ శిష్యుడు ఆ ధనాన్ని దొంగిలించి చెడి'పోయాడు'. యేసును శత్రువులకు అప్పగించాడు. చివరకు ఉరి పెట్టుకొని చచ్చాడు. అవును, దేవుని పేరట సేవ చేయువారు ధనానికి దూరంగా ఉండాలి. ధనాన్ని సేవకు వాడక సొంతానికి వాడుకొన్న వారందరూ తదుపరి కాలంలో తమ కీర్తిని పోగొట్టుకొని, సేవలో చెడ్డపేరు తెచ్చుకొనుట ఖాయం. చివరాఖరుకు రకరకాల కష్టనష్ట రోగాలు భరించుటా తప్పదు. ఇది దేవుని చట్టం. దానికెవరూ అతీతులు కారు. ఒకనాడు ప్రజలచే పూజించబడి.. తర్వాతి దినాల్లో చెడ్డపేరు తెచ్చుకొంటే ఏం లాభం? వారికేం ప్రయోజనం? చివరి దినాల్లో రోగాలు రొష్టులతో బాధపడి మరణిస్తే సమాజానికి ఇచ్చే సందేశమేంటి? ఆధ్యాత్మికులైనా, నాయకులైనా ఈ విషయం ఆలోచించాలి. బ్రతికున్నప్పటి వలే తమ మరణాంతరం కూడా ప్రజలకు తమయెడల అట్టి భావనే ఉండేట్లు చూచుకోవాలి. ప్రతి ఆధ్యాత్మిక నాయకుడు ఈ విషయాన్ని తమ బ్రతుకుల్లో చూపాలి. అలా చూపగలిగితే వారిని పూజించే నాయకులు, భక్తులు, ప్రజలు కూడా ఆ మాదిరినే అనుసరిస్తారు. ఎవరి జీవితమైనా ఇతరులకు మారిదిగా ఉండేట్లు చూచుకోవాలి. అట్టి వారే తమ శరీరాలను దేవునికి ఆలయంగా మలచుకోగలరు. దైవత్వాన్ని తమ బ్రతుకుల్లో చూపగలరు. అది చాలు! సమాజశ్రేయస్సుకు.

దేవుడనని చెప్పుకోవాల్సిన అవసరం లేదు. దేవుడనని భ్రమింపజేయాల్సిన అవసరం అంతకంటే లేదు. అమాయక భక్తులచే లేనిపోని ప్రచారాలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఆధ్యాత్మిక నాయకులకు తగదు. ఏ శరీరధారి తమ ప్రచారాల వల్ల దేవుడు కాలేడు. అందువల్లే ప్రభువైన యేసుక్రీస్తు తాను జీవించిన కాలంలో ఎక్కడా ఎవరితోనూ దేవుడనని చెప్పుకోలేదని బైబిల్లో చదువగలం. తాను చేసే అద్భుతాలను గూర్చి అవి జరిగిన వారితో మీరెక్కడా వాటిని గూర్చి చెప్పకండన్న ఆంక్ష విధించారు. ఆధ్యాత్మిక నాయకులకు ఇంతకన్నా మాదిరి చూపిన వ్యక్తి ఈ లోకంలో వేరొకరు లేరనుట అతిశయోక్తి కాదు.

## సృష్టికర్త..



**వివేకవతి.జో.**
అధ్యక్షులు
తెలుగు బాప్టిస్ట్ సంఘం
నెల్లిమర్ల

కొమ్మలనడుమ-రెమ్మలమీద-కోయిలమ్మ నడిగా!
ఎవరిచ్చారమ్మ-నీకు- ఈ - సుస్వరగళం?
నిన్ను-నన్ను-సృజించిన-సర్వాధికారి-సత్యదేవుడు-యెహోవ సుమ్మా.
హరిణమునడిగా - హంసనడిగా!
ఎవరిచ్చారమ్మ మీకు - కనులకింపైన ఈ సొగసు?
నిన్ను - నన్ను - సృజియించిన - అపురూప శిల్పి - అతిసుందరుడు యెహోవా సుమ్మా.
విరజాజులనడిగా - సిరిమల్లియనడిగా!
ఎక్కడివమ్మ - ఆ సుపరిమళాలు మీకు?
నిన్ను - నన్ను - సృజియించిన - కర్పూరజటామాంసి - సృష్టిదాత - కరుణారస - వాత్సల్యుడు యెహోవా సుమ్మా.
చుక్కలనడిగా - చుక్కలనడుమ - ఆ చంద్రుని అడిగా!
ఎవరునింపారమ్మ - ఆ జిలుగు వెలుగులతో మిమ్ము?
నిన్ను - నన్ను సృజియించిన - అపరతేజోమయుడు - నీతి భాస్కరుడు - యెహోవా సుమ్మా.
ఇంద్రధనస్సునడిగా - సంధ్యాసమాయాన్ని అడిగా!
ఎక్కడివమ్మ - ఆ రంగు రంగుల రమ్యాలు మీకు?
నిన్ను - నన్ను - సృజియించిన ధవళవర్ణుడు - రత్న వర్ణుడు- యెహోవా సుమ్మా.
గూటిలోన గువ్వనడిగా - గూడబాతు నడిగా!
ఎవరు నేర్పారమ్మ మీకు - ఆ బుడిబుడి వడివడి నడకలు?
నిన్ను - నన్ను సృజియించిన - నింగినున్న నిత్యనివాసి యెహోవా సుమ్మా

7
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 జులై 2016

# కోపము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



హృదయములోనుండి జీవధారలు బయలుదేరుతాయి కాబట్టి హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. హృదయములో దాగియుండి నీ జీవితమును పతనము చేసే మరియొక పాపము 'కోపము'. కోపపడుడి గాని పాపము చేయకుడి. కొన్ని మంచి కార్యముల కొరకు కోపగించినా వెంటనే కోపము తొలగించుకోవాలి. నీవు ఎప్పుడూ కోపగిస్తుంటే నీలోనున్న పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడి నిన్ను విడిచిపోతాడు. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు గనుక నీ హృదయములో కోపముంటే తొలగించుకోవాలి. కోపము నీలో ఉంటే పాపమునకు దారి తీస్తుంది. చేయకూడని కార్యములు చేయడానికి అపవాది నిన్ను ప్రేరేపిస్తాడు. కోపగించినా వెంటనే క్షమించాలి, ప్రేమించాలి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.

**"కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;"**

- ఎఫెసీ 4:26,27

**'కోపము'** ద్వారా కుటుంబములో సంబంధ బాంధవ్యములు దెబ్బతింటాయి. కుటుంబములో మనస్పర్థలు, గొడవలు మొదలై కుటుంబములు విచ్ఛిన్నమవుతాయి. కోపము నీ ఆలోచనశక్తిని నశింపజేస్తుంది. తలిదండ్రులు విచక్షణ లేకుండా పిల్లలను కోపగించడము వలన వారు ఇల్లు వదిలిపోతున్నారు. ఉద్యోగ స్థలములో యజమానుడు కోపగించాడని యౌవనబిడ్డలు క్షణికావేశంలో ఉద్యోగము వదిలిపెడతారు; పస్తులు పడియుంటారు. ఒకవేళ నీ యజమానుడు కోపగించినా సహించి క్షమాపణ అడగాలి. నీ కోపము వలన నష్టపోయేది నీవే. నీవు కాకుంటే నీ స్థానములో వేరొక వ్యక్తి నియమింపబడతారు.

**"ఏలువాడు నీ మీద కోపపడినయెడల నీ ఉద్యోగమునుండి నీవు తొలగిపోకుము; ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును."**

- ప్రసంగి 10:4

కొందరు కోపము, ఆవేశము ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇతరులను హత్య చేస్తారు. అందుకే కోపము మానాలి. **"తన కోపమే తనకు శత్రువు, తన శాంతమే తనకు రక్ష"** అని పెద్దలంటుంటారు. అందులో ఎంతో సత్యముంది. పాపములన్నిటిలో కోపమే ప్రధాన పాపమని అన్యులు నమ్ముతారు. పరిశుద్ధ గ్రంథములో కీర్తనకారుడైన దావీదు - **"కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము, వ్యసనపడకుము అది కీడుకే కారణము."** (కీర్తన 37:8) అంటాడు. 'Anger is temporary madness' అని ఇంగ్లీష్ భాషలో లోకోక్తి ఉంది. కొందరు కోపము వచ్చినప్పుడు పిచ్చిగా ప్రవర్తిస్తారు. అరచి కేకలు పెడతారు. ఇల్లంతా గందర గోళము చేస్తారు. సామాన్లు విసిరి కొడతారు. పిల్లలను చితకబాదుతారు. కొన్ని గృహాలలో భర్త భార్యను కొడతాడు; కొందరు భార్యలు భర్తను కొడతారు. ఇలాంటి గృహాలలో దైవసన్నిధి ఎలాగుంటుంది? మీరు అపవాదికి చోటివ్వకూడదు. ఒకరు కోపగిస్తే ఇంకొకరు మౌనంగా సహించి కోపము అణచుకోవాలి. అప్పుడు గొడవ అణిగిపోతుంది. కుటుంబములో శాంతి సమాధానము నెలకొని యుండాలంటే కోపము వదిలిపెట్టాలి. నీవు ప్రార్థన చేస్తే - **"సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును."** - రోమా 16:20

**"సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకడు క్షమించుడి."**

- ఎఫెసీ 4:31,32

దేహము దేవుని ఆలయము, పరిశుద్ధాత్మకు నిలయమైయుంది. నీవు ఎప్పుడూ కోపముతో వ్యసనముతో ఉంటే నీలో ఉన్న పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. అందుకే కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వమును విసర్జించి ఒకరియెడల ఒకరు దయగలిగి దేవుడు మనలను క్షమించినట్లు మనము ఒకరినొకరు క్షమించాలి. నీ హృదయములో జాలి, కరుణ, దయ నింపుకోవాలి. కోపమును తొలగించుకోవాలి. నీలో కోపము నిలిచియుంటే ఆత్మాభిషేకము పోగొట్టుకుంటావు. సిలువలో వ్రేలాడుతున్న యేసుక్రీస్తును జ్ఞాపకము చేసుకో. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. తిరుగుబాటు చేసిన వారికై విజ్ఞాపన చేశాడు.

**'కోపము'** నీ దేహమునకు కీడు చేస్తుంది. కోపము వలన సుఖంగా నిద్రపోలేవు. అందువలన నీ శరీరము అలసట, హైపర్ టెన్షన్, గుండెజబ్బులు, అల్సర్, స్టమక్ డిజార్డర్స్ లాంటి వ్యాధులకు నిలయమవుతుంది. పరిశుద్ధాత్మము నిలయముగా ఉండాల్సిన దేహము రోగాల బారిన పడుతుంది. కోపము వలన నీవు తీసుకున్న ఆహారము జీర్ణమవదని, ప్రేగులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని వైద్యులు అంటున్నారు. కోపము ద్వారా చర్మ సంబంధిత వ్యాధులు, ఎముకలకు సంబంధించిన వ్యాధులు కూడ వస్తాయని వైద్యశాస్త్రము తెలియజేస్తుంది. కాబట్టి కోపము తొలగించుకోవాలి. కోపము వచ్చినప్పుడు ఒకటి నుండి వంద వరకు అంకెలు లెక్కించుమని కొందరు సలహా ఇస్తారు. నన్నడిగితే కోపము నీలో ప్రవేశించకుండ దేవుని వెయ్యి నామములు ధ్యానిస్తుంటే నీ హృదయము ప్రేమతో, స్తుతులతో నింపబడుతుంది.

కోపము వలన నీ ముఖము వికారమవుతుంది. పండ్లు కొరుకుతూ అరుస్తూ దయ్యములాగా మారిపోతావు. యేసు రక్తములో కడుగబడిన నీవు దేవుని ముఖకాంతి కలిగి యుండాలి; అందుకే వెంట వెంటనే క్షమించే స్వభావము కలిగియుండాలి.

**"కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా, యెహోవా కయీనుతో - నీకు కోపమేల? ముఖము చిన్న బుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును."**

- ఆదికాం. 4:5-7

యెహోవా దేవుడు హేబేలు అర్పణను లక్ష్యపెట్టినందున, అతని సహోదరుడైన కయీను కోపముతో హేబేలును చంపివేస్తాడు. కోపము హత్యకు దారితీసింది. కయీను శాపగ్రస్తుడై పోయాడు. కోపము నీ హృదయములో ప్రవేశించకుండ నీ హృదయమును దేవుని వాక్యముతో నింపుకోవాలి. కోపము హత్యకు కారణమయింది.

**"కోపిష్ఠుడు కలహము రేపును ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును."** - సామెత 29:22

మనస్సులో దేవునికి చోటివ్వకుంటే చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు అప్పగిస్తాడు. అందుకే నీ హృదయంలో కోపముంటే తొలగించుకోవాలి.

**"మృదువైన మాటలు క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును."**

- సామెత 15:1

మృదువైన మాటలు కోపమును చల్లార్చుతాయి. కాబట్టి మన మాటలు మృదువుగా ఉండాలి. ఇతరులను నొప్పించే రీతిగా ఉండకూడదు. ముఖ్యముగా స్త్రీలు ప్రేమగా, మృదువుగా మాట్లాడితే ఆ గృహాలలో ఎంత నెమ్మది ఉంటుంది! కొందరు ఎదుటివారితో చాలా దురుసుగా సమాధానమిస్తారు. కోపము చిన్నగా రగులుకొని ఇల్లంతటిని తగులబెడుతుంది. అసమాధానము, దు:ఖము, పాపము, శాపమునకు దారితీస్తుంది. అందుకే విశ్వాసికి కోపము తగదు. అందరితో సమాధానముగా ఉండాలి. సమాధానము వెదకి దానిని వెంటాడాలి. శక్యమైతే సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండాలి. మేలు చేత కీడును జయించాలి. నీ శత్రువు నీ యింటికి వచ్చినా ప్రేమతో ఆహ్వానించాలి. భోజనము పెట్టాలి.

**"నీ పగవాడు ఆకలిగొనినయెడల వానికి భోజనము పెట్టుము దప్పిగొనినయెడల వానికి దాహమిమ్ము అట్లు చేయుటచేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు యెహోవా అందుకు నీకు ప్రతిఫలమిచ్చును."** - సామెత. 25:21,22

పగతీర్చుట దేవుని పని. యుద్ధము యెహోవాది. దేవుడు నీ పక్షమున కార్యములు సఫలము చేయాలంటే నీ కోపము అణచుకొని అందరిని ప్రేమించాలి, క్షమించాలి. అప్పుడే నీ జీవితములో దైవకార్యములు చూస్తావు.

కొన్ని సంవత్సరాల క్రిందట దాదాపు 70 సంవత్సరాల వృద్ధుడు నా దగ్గరకు వచ్చి అమ్మా, మా ఇల్లు దర్శించి, ప్రార్థన చేయుమని అడిగాడు. వారి పిల్లలందరికి వివాహములయి ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. పెద్ద ఇంట్లో భర్త, భార్య మాత్రమే ఉంటారు. కాని వేరు వేరుగా ఉంటారు. 30 సంవత్సరాల నుండి ఆ భార్య అతనితో మాట్లాడము మానేసింది. వృద్ధాప్యములో ఎవరికి వారు ఒంటరిగా గడుపుతున్నారు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. డిఫెన్స్‌లో ఉద్యోగము చేసేటప్పుడు ఆ వ్యక్తి ఏదో చిన్న పాపము చేశాడని ఆమె మాట్లాడటము మానివేసింది. ఆ భార్య ఎంత కఠినత్మురాలంటే భర్తకు గుండె నొప్పి వచ్చి గట్టిగా అరుస్తుంటే కూడా రాలేదు. ఆ వ్యక్తి చనిపోయాడు. ఎంత క్రూరమైన స్వభావము. భార్యాభర్తలంటే ఏకశరీరము. ఒకరు తప్పుచేస్తే వేరొకరు క్షమించాలి. పరిశుద్ధాత్మతో నింపబడితే నీకు కీడు చేసిన వారిని కూడా క్షమించి ప్రేమిస్తావు. దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనము ఇతరులను క్షమించాలి. ప్రేమ దోషములను కప్పుతుంది. భర్త కోపగించినా ప్రేమించు, పరిచర్యచేయి, ఆహారము వడ్డించు, నీలోని ప్రేమకు ఆయన కోపము మంచులా కరిగిపోతుంది. దేవుని దీవెనలు అట్టి కుటుంబముల మీద ఉంటాయి. జ్ఞానము కలిగిన స్త్రీగా ప్రార్థనతో, సహనముతో, ప్రేమతో దేవుని వాక్యము మీద నీ గృహము కట్టుకోవాలి.

యేసు ప్రభువు మందిరములో క్రయ విక్రయములు జరుగుట చూసి వారి బల్లలను పీఠములను పడద్రోసి నా మందిరము సమస్త జనులకు ప్రార్థనా మందిరము, మీరెందుకు దొంగల గుహగా చేశారని వారిని గద్దించాడు. మంచి కార్యము కొరకు ప్రభువు కోపగించాడు. దేవుని కోపము నిమిషమాత్రమే గాని ఆయన దయ ఆయుష్కాలమంత ఉంటుంది. మందిరము పాడు చేస్తున్నారని కోపగించాడు గాని వెంటనే దయతో కనికరముతో నింపబడి కుంటివారిని గ్రుడ్డివారిని స్వస్థపరచాడు.

**"యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చు వారి బల్లలను గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసి - నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను. గ్రుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకురాగా ఆయన వారిని స్వస్థపరచెను."**

- మత్తయి 21:12-14

దేవుని సేవకులు, నిన్ను నడిపించే కాపరిగా నిన్ను గద్దిస్తే వారిపై అలగడము, మందిరమునకు రాకుండా వారికి వ్యతిరేకముగా మాట్లాడము నీకు దీవెనకరము కాదు. నిన్ను సరియైన మార్గములో నడుపుటకు వారిని ఆత్మాభిషేకముతో నింపి నీకు కాపరిగా నియమించినందుకు దేవుని స్తుతించాలి. నిన్ను గద్దించి బుద్ధిచెప్పి సరిచేసే వారు లేకుంటే పట్టాలు తప్పి ప్రమాదములో పడిపోతావు. అందుకే దావీదు భక్తుడు నీతిమంతుడు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము; అట్టి అభిషేకమును నేను త్రోసివేయను అంటున్నాడు. హృదయములోనుండి కోపము తొలగించుకొని సాధువైనట్టి మృదువైన స్వభావముతో నిండియుండాలి.

**"ఎట్లనగా వారు అతని ఆత్మమీద తిరుగుబాటుచేయగా అతడు తన పెదవులతో కానిమాట పలికెను."** -కీర్తన 106:33

ఇశ్రాయేలు ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు వారిని నడిపించే నాయకుడైన మోషే సహనము కోల్పోయి కోపముతో ద్రోహులారా, అని కానిమాట పలికాడు. మోషే గొప్ప దైవజనుడు; దేవుని చేత ఎన్నుకొనబడిన వ్యక్తి; లక్షలాది ఇశ్రాయేలు ప్రజలను నడిపిస్తున్నాడు. దేవుడు అతనితో ముఖాముఖిగా మాట్లాడుతాడు. భూజనులందరిలో సాత్వికుడు. అయినా క్షణికావేశముతో ప్రజలను ద్రోహులారా అని అనరాని మాట పలికి కనాను రాజ్యము చూడలేకపోయాడు. బండ నుండి నీళ్లు ఇవ్వగలిగింది దేవుడు. మోషే దేవుడు చెప్పినట్లు చేస్తే బండలో నుండి నీళ్లు దేవుడిస్తాడు గాని

**"ద్రోహులారా వినుడి; మేము ఈ బండలో నుండి మీకొరకు నీళ్లు రప్పించవలెనా? అనెను."**

- సంఖ్యాకాం. 20:10

మహాకోపిష్ఠి, జగడగొండి, మూర్ఖుడు, మూర్ఖురాలు అని అనిపించుకోకుండ పరిశుద్ధులు, ఆత్మపూర్ణులు దేవునియందు భయభక్తులు కలిగినవారు అనే సాక్ష్యము ఎంత బాగుంటుంది. అందుకే

**"దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము."** - కీర్తన 139:23,24

అని ప్రార్థించాలి. వాక్యమనే అద్దములో నిన్ను నీవు పరీక్షించుకొని నీ హృదయములో పాపముంటే తొలగించుకొని పరివర్తన చెంది పరిశుద్ధ జీవితము జీవించాలి.

**ప్రార్థన :** ప్రభువా, నా హృదయములో నుండి కోపము తొలగించి దీర్ఘశాంతము దయచేయి. పట్టణము పట్టుకొను పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతుడు శ్రేష్ఠుడని నీ వాక్యము బోధిస్తుంది. కాబట్టి ఓర్పు, సహనము, శాంతి నాకు దయచేయండి. క్రీస్తు సారూప్యము లోనికి నన్ను మార్చుమని యేసు నామములో అడుగుతున్నాను తండ్రీ! ఆమేన్!

## 'క్రైస్తవనాడు' కార్యాలయం అడ్రసు మారింది!

'క్రైస్తవనాడు' పేపరు కార్యాలయ చిరునామ మారింది. సొంత కార్యాలయం ఏర్పాటు జరిగేట్లు పాఠకులు తమ తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని కోరుతున్నాం - ఎడిటర్

**'క్రైస్తవనాడు', 13-237, అంబేద్కర్ నగర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, టిఐసి పాయింట్ దరి, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.**

**13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040**

## పి.బి.ఆర్.కన్‌స్ట్రక్షన్స్ అధినేత భోగేశ్వర రావు

# కృతజ్ఞతా కూడిక

**ఆరిలోవ, విశాఖపట్నం :** స్థల వివాదంలోంచి విడుదలిచ్చిన దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తూ పిబిఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత భోగేశ్వర రావు అదే స్థలంలో నిర్మించిన గృహాల్ని ప్రారంభిస్తూ కృతజ్ఞతా కూటమిని ఏర్పాటు చేసారు. స్థానిక కాపర్లు పాల్గొని వాక్యమందించారు. కోమట్ల (షావుకార్ల) కులం నుంచి ప్రభువుని నమ్మి బలమైన సాక్ష్యులుగా నిలిచిన కుటుంబం వీరిదని, వీరి కుటుంబీకులందరూ ప్రభువుని నమ్మారని కాపర్లు భోగేశ్వర రావు కుటుంబాలను గురించి సాక్ష్యమిచ్చారు. భోగేశ్వర రావు కుటుంబీకులు విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు. తామేవిధంగా ప్రభువును నమ్మినది, వ్యాపారంలో ప్రభువు వారికి చేసిన సహాయం గురించి, వారి కుటుంబీకులందరూ ఏ విధంగా పాల్గొంటూ సేవలందిస్తున్నారన్నదాని గురించి చెబుతూ ఆ కూటమిలో భోగేశ్వర రావు చెప్పుకొచ్చారు.



మాట్లాడుతున్న భోగేశ్వర రావు




## ఎనిమిదిన్నర దశాబ్దాలు దాటిన పాస్టర్ గండి శామ్యూల్ జాన్

# పుట్టినరోజు వేడుక

**'క్రైస్తవనాడు' ప్రత్యేక ప్రతినిధి, పి.ఎం.పాలెం, విశాఖపట్నం, జూలై 13 :** స్థానిక బేతేల్ అసెంబ్లీ సంఘకాపరి పాస్టర్ గండి శామ్యూల్ జాన్ 86వ, పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు. స్థానిక కాపర్లు, విశ్వాసులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు అందించారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన రెవ.పురిజాల సుధాకర్ నాటి కార్యక్రమంలో వాక్యమందించారు. పాస్టర్ గండి శామ్యూల్ జాన్ కుమారులు, కుమార్తెలు, కోడళ్లు, అల్లుడ్లు, మనుమలు, మనుమరాళ్లు అందరూ పాస్టర్ గండి శామ్యూల్ జాన్ దంపతుల చుట్టూ చేరి తమ ఆప్యాయతను చాటుకున్నారు. నాటి కార్యక్రమంలో పాల్గొన్నవారిలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ దంపతులూ ఉన్నారు. ఎడిటర్ దంపతులకు మరియు వారి పెద్దకుమార్తె వైవికె శివలక్ష్మి కి పాస్టర్ శామ్యూల్ జాన్ బాప్తిస్మమిచ్చారని ఎడిటర్ నాడు కొందరితో చెప్పుకొనుట ఈ ప్రతినిధి కంటపడింది.




## లివింగ్ క్రైస్ట్‌చర్చ్ ఫోకస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో..

# సువార్త సభలు

**గాజువాక, విశాఖపట్నం :** ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.శాంసన్ ఆధ్వర్యంలో గాజువాకలో సువార్త సభలు జరిగాయి. 'లివింగ్ క్రైస్ట్ చర్చ్ ఫోకస్ మినిస్ట్రీస్' ద్వారా సభలు నిర్వహించబడ్డాయి. ఈ సభల్లో ప్రసంగాలు విశ్వాసుల్ని ఆకట్టుకున్నాయి. ముగింపులో ప్రార్థనా ఆశీర్వాదాలతోబాటు శుభాకాంక్షలు అందించారు 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' డైరెక్టర్ బిషప్ ఎం.మోహనరావు.



శుభాకాంక్షలందిస్తున్న బిషప్ ఎం.మోహనరావు

**లోకోక్తి :** నీకు విజ్ఞానం కావాలీ ఉంటే అన్ని పుస్తకాలు క్షుణ్ణంగా చదవాలి. తెలివితేటలు కావాలీ అంటే అందరినీ నిశితంగా గమనిస్తుండాలి.




# భూకంపాన్ని ముందే పసిగట్టే చీమలు

సాధారణంగా చీమలు పగలంతా ఆహారం కోసం వెతుకుతుంటాయి. రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటాయి. కానీ భూకంపం వచ్చే ముందు చీమలు తమ పుట్టకు తిరిగి చేరకుండా బయటనే అటూఇటూ హడావిడిగా తిరుగు తుంటాయి. ఈ వింత అసాధారణ ప్రవర్తన భూకంపం సంభవించిన తరువాతి రోజు వరకూ కొనసాగుతుందని జర్మనీలోని డుయిస్‌బర్గ్‌సెన్ యూనివర్శి టీకి చెందిన గే బ్రికల్ బెర్బ్రిచ్ అనే శాస్త్రజ్ఞురాలు ఈ అధ్యయనాన్ని ఐరోపా జియోసైన్సెస్ యూనియన్ వార్షిక సమావేశంలో వెల్లడించారు. అయితే చీమలు ఎలా ముందుగా భూకంపాన్ని పసిగట్ట గలవు? అని ప్రశ్నించుకుంటే వెలువడే వాయువుల్లో మార్పును గ్రహిం చడం లేదా భూ అయస్కాంత క్షేత్రంలో స్వల్ప మార్పులు తెలుసుకోవడం. రెడ్‌వుడ్ చీమలకు కెమోరెసెప్టర్స్ అనే ప్రత్యేక కణాలు ఉంటాయి.

అవి కార్బన్ డై ఆక్సైడ్ స్థాయిల్లోని మార్పులను తెలుసుకోగలుగుతాయి. అలాగే చీమలకు మేగ్నెటో రెసెప్టర్ కణాలు ఉంటాయి. అవి విద్యుత్ ఆయస్కాంత క్షేత్రస్థాయిలను తెలుసుకోగలుగు తాయని బెర్బ్రిచ్ వివరించారు. బెర్బ్రిచ్ బృందం ఎక్కడభారీ భూకంపాలు తరచుగా జరుగుతుంటాయో అక్కడ కూడా తమ పరిశోధన కొనసాగించాలని ప్రయత్నిస్తున్నారు. భూకంపాల తీవ్రత ఫలితంగా జంతువులు పక్షుల్లో ఏవిధమైన ప్రవర్తన ఉంటుందో ప్రపంచం మొత్తం మీద విస్తృతంగా పరిశోధనలు జరిగాయి. కానీ ముందుగా కచ్చితంగా భూకంపాలను పసిగట్టగలిగే అధ్యయనాలు ఇప్పటివరకు వెలుగులోకి రాలేదు.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.